భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

భారత్ సమాచార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: పాల్వంచ మండలం జగన్నాథపురం, కేశాపురం గ్రామాల మధ్య వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

ఆదివారం కావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కోరికలు నెరవేరాలని మొక్కులు సమర్పించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది.

ఈ సందర్భంగా ఆలయ EO విజయ్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా తాగునీటితో పాటు అవసరమైన ఇతర సేవలను భక్తులకు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar